

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు



శనివారం | 12-10-2024 | పేజీలు: 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 196 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru




BLUE HORIZON MOVIE FACTORY
18 నే విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లు కాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


KROSSWIRE KREATIONS
A FILM BY
KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS
OCTOBER
18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED
ADITYA MUSIC


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY
RAMESH CHEPPALA
PRODUCED BY
VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE
OCTOBER
25
IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క



SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (SE)


దసరా శుభాకాంక్షలు
హంతుడు
THE DESTROYER
DR. LAKSHMANA RAO DIGGALA DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
దసరా శుభాకాంక్షలు

మహిషాసుర మర్ధినిగా భద్రకాళి



వరంగల్ కల్చరల్, అక్టోబరు 11: ఆధ్యాత్మిక నగరంగా కొలువదీరిన ఓరుగల్లు నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారానికి తొమ్మిదో రోజుకు చేరు కున్నాయి. మహిషాసురమర్ధిగా భద్రకాళి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి కల్పాన్ని అనుసరించి అమ్మవారిని సర్వభూపాల వాహనంపై ఊరేగించారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన నవరాత్రుల యాగాలను, హోమా లను పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఐఏఎస్ అధికారి అమయ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు న్నారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, సేవాకర్తలు అమ్మవారిని దర్శించుకోగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మిగతా 6వ పేజీలో..

శనివారం | 12-10-2024 | పేజీలు: 10 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 | సంచిక (Issue) : 196 | వరంగల్

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

సంతలు లేక చింతలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థలాల కొరత
- కొత్తగా 60 సంతల ఏర్పాటుకు నిర్ణయం
- ఒక్కటి కూడా ఏర్పాటు కాని వైనం
- ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు, రైతులు

వివరాలు 6లో..



జమ్మి పూజ (ఫైల్)

దసరా వచ్చిందయ్యో..

- విజయదశమి వేడుకలకు రంగం సిద్ధం
- సరదా పండుగకు ముస్తాబైన ఉమ్మడి జిల్లా
- రావణాసుర వధ ఘట్టాలకు ఏర్పాట్లు పూర్తి
- రంగలీల మైదానం, సిద్ధేశ్వరగుడి ప్రాంగణంలో వేడుకలు
- దహనం కానున్న 50 అడుగుల ఎత్తైన రావణ ప్రతిమలు
- కొనుగోళ్లతో సందడిగా మారిన నగర మార్కెట్లు

6



ఆయుధ పూజ (ఫైల్)





రాజు (ఫైల్) అన్వేష్(ఫైల్)

పండుగ పూట విషాదం

- చెట్టును ఢీకొట్టిన బైక్
- ఇద్దరు యువకుల దుర్మరణం
- రాయపర్తి మండలం వాంకుడోతు తండాలో ఘటన

2

ఆర్టీసీ కార్మికుల అరిగోస..

- అదనపు డ్యూటీలతో అనారోగ్య సమస్యలు
- మహాలక్ష్మి పథకంతో అధిక పనిభారం
- సిక్ లీవులు ఇవ్వకపోవడంతో ఆందోళన
- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు

6



డిసెంబరులో ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక!?

తేలనున్న కాళేశ్వరం మనుగడ

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై 80% పరీక్షలు పూర్తి!
- ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కీలక చర్చలు
- మంత్రి చిత్తశుద్ధికి ఎన్డీఎస్‌ఏ చైర్మన్ ప్రశంసలు



న్యూఢిల్లీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు మనుగడ ఏంటనేది డిసెంబరులో తేలనుంది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలా, కొనసాగిస్తే ఎలా..? అన్న అంశాలపై డిసెంబరులోనే సమగ్ర నివేదిక ఇవ్వగలమని 'జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్డీఎస్‌ఏ)' అధికారులు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో ఎన్డీఎస్‌ఏ చైర్మన్ అనిల్ కుమార్ విజ్, కాళేశ్వరం బ్యారేజీ కమిటీ చైర్మన్ చంద్రశేఖరన్ అయ్యర్‌లతో సమావేశమయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి మూడు జాతీయ ప్రయోగ శాలలు తమ పరీక్షల్ని దాదాపు 80 శాతం ముగించాయని, మరో 20 శాతం జరపాల్సి ఉందని అధికారులు మంత్రికి చెప్పినట్లు తెలిసింది. మేడిగడ్డ వదిలేసినా కన్నెపల్లి వద్ద తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్వహించి, ఆయకట్టును నిలుపుకోవాలని భావిస్తున్నట్లు ఉత్తమ్ వారికి చెప్పారు. వార్ధాపై బ్యారేజీతో పాటు ప్రాణహితపై తుమ్మిడిహట్టికి దిగువన రబ్బర్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదన గురించి ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ రెండింటి నీళ్లను గ్రావిటీ ద్వారా సుందిళ్లకు తరలించి ఎల్లంపల్లిలోకి పంపింగ్ చేయాలనుకుంటున్నట్లు ఆయన వివరించారు. మేడిగడ్డ తప్ప అన్ని ఇతర నిర్మాణాలను వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే ఏదైనా తుది నివేదికల ద్వారానే సాధ్యమని ఎన్డీఎస్‌ఏ అధికారులు చెప్పినట్లు తెలిసింది. భూపరీక్షలు చేసిన తర్వాతే తుది నివేదిక ఇవ్వగలమని ఎన్డీఎస్‌ఏ అధికారులు చెప్పారు. గతంలో తాము చెప్పిన పరీక్షలను చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆలస్యం చేశారని, ఈలోపు వర్షాకాలం వచ్చిందని కేంద్ర అధికారులు చెప్పినట్లు సమాచారం. కొన్ని చోట్ల చేసిన మరమ్మతులపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా ఎన్డీఎస్‌ఏకు లేఖ రాసి ఆగమేఘాలపై ఈ సమావేశం ఏర్పాటు చేయమని కోరడంతో అధికారులు దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులను పిలిచి సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో మూడు బ్యారేజీల విషయంలో దాదాపు అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించారు. బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశాలు లేవని తాము చెప్పామని ఎన్డీఎస్‌ఏ అధికారులు అన్నట్లు తెలిసింది. ఉత్తమ్ తండ్రి మరణించిన విషయాన్ని తెలుసుకుని సమావేశంలో ఎన్డీఎస్‌ఏ చైర్మన్ తీవ్ర సంతాపం తెలిపారు. గురువారం తండ్రి పెద్ద కర్మ జరిగిన వెంటనే ఉత్తమ్ ఈ సమావేశానికి రావడం ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ప్రశంసించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో కనీసం రెండు బ్యారేజీలనైనా కాపాడగలిగితే రైతాంగానికి మేలు జరుగుతుందని, తాము సాధ్యమైనంత త్వరలో పరీక్షలు పూర్తి చేసి తుది నివేదికలు సమర్పిస్తామని సమావేశంలో అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

స్కిల్ వర్సిటీలో 4 కోర్సుల్లో ప్రవేశాలు

- ఈ నెల 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నాలుగు కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కోరింది. వర్సిటీలో మూడు స్కూళ్ల(విభాగాలు)ను ఇప్పటికే ప్రారంభించారు. స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాసూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ విభాగాల్లో నాలుగు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, కీ కస్టమర్ ఎగ్జిక్యూటివ్, ఫినిషింగ్ స్కిల్స్ ఇన్ నర్సింగ్ ఎక్సలెన్స్, ఫార్మా అసోసియేట్ కోర్సుల్లో ఈ నెల 29వ తేదీలోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఈ కోర్సుల్లో చేరిన వారికి నవంబరు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. తరగతులను ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈస్కీ)తోపాటు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తాత్కాలిక క్యాంపస్‌లలో నిర్వహించనున్నారు. దరఖాస్తులను వర్సిటీ వెబ్‌సైట్ (http://yisu.in)లో సమర్పించాలని కోరారు.

విద్యాశాఖ..

సమూల ప్రక్షాళన

అందుకే ఆ శాఖను నా వద్దే పెట్టుకున్నా.. టీచర్ల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేశాం

- ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య: సీఎం రేవంత్
- కొందుర్గులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన
- రాష్ట్ర వ్యాప్తంగా 28 చోట్ల ఒకే రోజు భూమి పూజ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నామని, అందుకే ఆ శాఖను తన వద్దే పెట్టుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించామన్నారు. పేదలకు విద్యను చేరువ చేయాలన్న సదుద్దేశంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని వెల్లడించారు.



1972లో పీవీ నర్సింహారావు దార్శనిక ఆలోచనతో రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని తీసుకొచ్చారని, అలాంటి స్కూల్‌లో చదువుకొనే బుర్రా వెంకటేశం వంటి వారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ఎన్నికలకు ముందు మాట ఇచ్చామని, ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కొందుర్గులో రూ.125కోట్లతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేయగా.. మిగతా చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పేదలకు విద్యను దూరం చేసేందుకు కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో 5వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారని గుర్తు చేశారు. పేదలందరూ గొర్రెలు బర్రెలు, పందులు మేపుతూ చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. చదువుకునే విద్యార్థులను కూడా కులాల వారీగా విభజించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరు గురుకులాలు ఏర్పాటు చేసి.. ఇరుకు గదుల్లో విద్యార్థులను బంధించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటే ప్రశ్నిస్తారనే భయంతో.. వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. 33 జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను దిగమింగి పార్టీ భవనాలు కట్టుకున్నారు కానీ.. పేద పిల్లలు ఉండే హాస్టళ్లు, గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. చివరకు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల మేర అప్పులు చేసిన కేసీఆర్.. పాఠశాలల్లో సదుపాయాల కోసం రూ.10వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు.

సున్నా వచ్చినా.. జ్ఞానోదయం కాలేదు?

పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా.. బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ వాళ్లకు జ్ఞానోదయం కాకున్నా పర్వాలేదు. మా మిత్రుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఏమైందో అర్థం కావడం లేదు. ఆయనంటే నాకు గౌరవం ఉంది. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదు... పేద విద్యార్థుల కోసం రూ.కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? పేదలకు విద్య, వైద్యం దూరం చేసిన ఆ దొరల పక్కనే చేరి మమ్మల్ని విమర్శించడం దారుణం. కేసీఆర్ వారసులు రాజ్యాలు ఏలాలి.. వందల కోట్లు దోచుకోవాలి..పేదలు మాత్రం బర్రెలు, గొర్రెలు, పందులు కాసుకోవాలా?" అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే 90 రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, తాజాగా 11వేలమంది టీచర్లను నియమించామని గుర్తు చేశారు. "ఎవరితోనైనా చెలగాటం ఆడవచ్చు కానీ.. టీచర్లతో చెలగాటమాడితే కష్టం. టీచర్లు ఏమీ అనరు గానీ.. పోలింగ్ బూత్‌లో వారు చేయాల్సిన పని చేస్తారు" అని చలోక్తి విసిరారు.

అన్ని వర్గాలు కలిసి మెలసి ఉండేలా..

ఒక్కో సమీకృత గురుకులాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని, రూ.125కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు కల్పిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. 2500 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా వీటిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక్కడ చదువుకునే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇక్కడ నుంచే రావాలని తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేర్వేరుగా గురుకులాలు ఉంటే వారి మనసుల్లో బాధ ఉంటుంది. మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు.. వేరుగా పెడుతున్నారనుకునే ప్రమాదం ఉంది. అందుకే చిన్నప్పటి నుంచి అందరూ కలిసి మెలిసి ఒకే చోట సోదర భావంతో ఉంటే భవిష్యత్తులో వారి మధ్య కల్మషాలు ఉండవు. అందుకే కులమతాలకు అతీతంగా పిల్లలంతా కలిసి ఉండాలనే సమీకృత గురుకులాలు తెస్తున్నాం" అని తెలిపారు.

నేను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినే

తాను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినేనని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదివానని గుర్తు చేసుకున్నారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ విద్యా వ్యవస్థ.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. తమ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు మణి తేజ, శృతి పేర్కొన్నారు. సభలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం గొప్ప విషయమంటూ ఆ ఇద్దరు విద్యార్థులను సీఎం అభినందించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లికి రానున్నారు. కుటుంబసభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

7 కిలోమీటర్లు నడిచి

స్కూల్‌కు వెళ్లే వాళ్లం

ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు

- లక్ష్మీపురం సభలో భట్టి విక్రమార్క భావోద్వేగం
- యువతను నంబర్-1గా తీర్చిదిద్దుతాం: తుమ్మల
- విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట: పొంగులేటి
- కేసీఆర్‌కు మళ్లీ అధికారం... కల్లే: కోమటిరెడ్డి



(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

చిన్నతనంలో తన స్వగ్రామమైన లక్ష్మీపురం నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నిత్యం వాగులు, వంకలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. "మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తల దువ్వి పాఠశాలకు పంపించి.. తిరిగి వచ్చే వరకు నా బిడ్డ ఎట్ల వస్తాడో, ఏమైన ప్రమాదాలు జరుగుతాయో? ఏమో? అని ఆందోళన చెందేది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనలాగే సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన స్వగ్రామంలో సౌకర్యాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితి నేటి తరం విద్యార్థులకు రాకూడదనే ఒకే సారి 28 సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం పరిధిలో నిర్మించనున్న సమీకృత గురుకుల భవనాలకు భట్టి విక్రమార్క భూమిపూజ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికల్లా సమీకృత గురుకులాల్లో తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతను నంబర్-1 స్థానంలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ఒకే రోజు 28 సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండాలో సమీకృత గురుకుల భవనానికి శంకుస్థాపన చేసి, ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకుని.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్లులో సమీకృత గురుకుల భవానినికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 28 పాఠశాలల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా సమీకృత గురుకుల పాఠశాలలు ఉంటాయన్నారు. పదేళ్ల పాలనలో రూ.7లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఇకపై నమ్మరని, ఆ కుటుంబానికి అధికారం కల్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు ఈ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తామని ప్రకటించారు. ములుగులో త్వరలో ఐటీ కంపెనీ ఏర్పాటు కానుందని మంత్రి ధనసరి సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని ఇంచర్ల వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. కుల, మత, వర్గ తేడా లేకుండా ఈ గురుకులాల ద్వారా ఉచిత విద్యను అందిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడవిసోమన్‌పల్లిలో గురుకులానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ స్కూళ్లలో 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందన్నారు. కాగా, కొడంగల్‌లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేశారు.ర





ఖమ్మం జిల్లాలోని జింకలతండాలో గురుకుల భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల; పొన్నేకల్లులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

ఐఏఎస్‌ల కింకర్తవ్యం?

16లోగా ఏపీలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ.. కోర్టును ఆశ్రయించే అవకాశం

రెండు రాష్ట్రాలు అంగీకరిస్తేనే డిప్యుటేషన్..ముందు రిపోర్టు చేయాలని ఆలోచన

హైదరాబాద్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఆదేశాల ప్రకారం.. తెలంగాణను వీడి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన ఐదుగురు ఐఏఎస్‌లు ఎ.వాణిప్రసాద్, వాకాటి కరుణ, డి.రొనాల్డ్‌రాస్, మల్లెల ప్రశాంతి, ఆమ్రపాలి కాట, ముగ్గురు ఐపీఎస్‌లు అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిల్లో తర్జనభర్జన మొదలైంది. ఏపీకి వెళ్లిపోవడమా? ఇతర మార్గాలను అనుసరించడమా? అని వారు మల్లగుల్లాలు పడుతున్నారు. కాగా, డీవోపీటీ నిర్ణయాన్ని, హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లడమా, సుప్రీం కోర్టు తలుపు తట్టడమా అని ఆలోచిస్తున్నారు. డివిజన్ బెంచ్, సుప్రీంకు వెళ్లడం వీటిలో ఏది చేయాలన్నా ముందుగా ఏపీలో చేరాల్సిందేనని ఐఏఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎందుకంటే.. డీవోపీటీ ఇచ్చిన గడువు ఎక్కువగా లేకపోవడమే. దసరా, 13న ఆదివారం కావడంతో 14, 15 తేదీల్లో మాత్రమే కోర్టుకు వెళ్లే అవకాశాలున్నాయి. అయితే, ఇది ఈ రెండు రోజుల్లో తేలే వ్యవహారంగా కనిపించడం లేదు. దీంతోనే ముందుగా ఏపీలో చేరతారని తెలుస్తోంది. కాగా, ఏపీ వెళ్లాల్సిన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిశారు. ఇతరత్రా మార్గాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు. వాణీప్రసాద్‌కు డీవోపీటీ రాసిన లేఖలో ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎప్పటిలోగా అని నిర్దిష్ట తేదీని పేర్కొనలేదు. దాంతో కోర్టుకు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కొంతమంది అధికారుల అంతర్రాష్ట్ర డిప్యూటేషన్‌పై చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఆమ్రపాలి కాటను ఇలా కొనసాగించాలంటూ తెలంగాణ ప్రభుత్వం డీవోపీటీని కోరుతుందేమోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటివి సైతం ఇప్పట్లో తేలకపోవచ్చు. దీనిపై ఇరు రాష్ట్రాల సీఎంలు పరస్పర అంగీకారానికి వచ్చి, డీవోపీటీకి లేఖ రాయాల్సి ఉంటుంది. డీవోపీటీ నిర్ణయం తీసుకోవాలంటే 15-20 రోజులు పట్టవచ్చు. కానీ, ఏపీలో చేరాల్సిన గడువు (ఈ నెల 16) ముంచుకొస్తోంది. ఈ దృష్ట్యా ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు తెలంగాణలో కొనసాగే అవకాశాలు దాదాపుగా సన్నగిల్లినట్లేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

మేం ఇక్కడే ఉంటాం!

- ఏపీలోనే మమ్మల్ని కొనసాగించండి
- సీఎంకు ముగ్గురు ఐఏఎస్‌ల వినతి

అమరావతి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించాలని, ఇక్కడే విధులు నిర్వహిస్తామని ముగ్గురు ఐఏఎస్ అధికారులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. ఈ నెల 16వ తేదీలోపు తెలంగాణలో రిపోర్టు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆరోగ్య శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కె.సృజన, కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ తోలేటి శుక్రవారం సాయంత్రం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. తమ సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని.. పోస్టింగ్ తీసుకునే సమయంలో తాత్కాలిక అడ్రస్ కింద హైదరాబాద్ చిరునామాలు ఇచ్చామన్నారు. కేవలం అడ్రస్‌లో మార్పు వల్ల తమను తెలంగాణకు కేటాయించారని తెలిపారు. స్థానికత కింద తమను ఇక్కడే కొనసాగించేలా చూడాలని కోరారు. వారి అభ్యర్థనపై సీఎం సానుకూలంగా స్పందించారు. డీవోపీటీ అధికారులతో మాట్లాడతానని, కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని తనకు ముందే ఎందుకు చెప్పలేదని ఆయన వారిని ప్రశ్నించినట్లు తెలిసింది. చెప్పి ఉంటే కేంద్రంతో మాట్లాడి ఉండేవాడినని అన్నట్లు సమాచారం. కాగా.. తెలంగాణలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ ఆదేశాలపై కోర్టుకెళ్లాలని ఐఏఎస్‌లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ అక్తర్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

- నివేదిక సమర్పణకు 60 రోజుల సమయం
- 2011 జనాభా లెక్కలే అధ్యయనానికి ప్రాతిపదిక
- విధి విధానాల్లో స్పష్టం చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల వర్గీకరణ దిశగా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. శుక్రవారం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. షెడ్యూల్డు కులాల ఉప-వర్గీకరణపై లోతైన అధ్యయనం నిర్వహించటానికి, సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కమిషన్ నియామకానికి సంబంధించి శుక్రవారం ఉత్తర్వు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీలలోని అన్ని వర్గాలకు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదికను సమర్పించాలని జీవోలో పేర్కొంది. ప్రధానంగా మూడు అంశాలపై పరిపూర్ణ అధ్యయనం చేయాలని కమిషన్‌కు ఇచ్చిన విధి విధానాల్లో ప్రభుత్వం సూచించింది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొని జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేస్తుంది. ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో కమిటీ వేసింది. మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. వర్గీకరణపై లోతైన అధ్యయనం కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ వేయాలని సిఫార్సు చేసింది. ఆ మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషన్ సమావేశాలను రాష్ట్రంలో ఎక్కడైనా నిర్వహించుకోవచ్చు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి 60 రోజుల వ్యవధిలో నివేదికను సమర్పించాలి. మౌలిక సదుపాయాలను ఎస్సీ అభివృద్ధి శాఖ సమకూర్చాలి. కమిషన్ అడిగిన అవసరమైన పత్రాలు, ఆధారాలను సంబంధిత అధికారులు అందజేయాలని నిర్దేశించింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్టు- 1952 ప్రకారం ఈ న్యాయ కమిషన్‌కు అధికారాలు సంక్రమిస్తాయి.

కమిషన్ విధివిధానాలు

- తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలలోని సజాతీయ ఉప కులాలను ఒక గుంపుగా చేరుస్తూ అన్ని కులాలను శాస్త్రీయ పద్ధతిలో హేతుబద్ధంగా వర్గీకరించాలి. ఇప్పటికే అందుబాటులో ఉన్న సమకాలీన సమాచారం, 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి.
- షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాల మధ్య ఉన్న అంతరాలను గుర్తించేందుకు అనుభావిక అధ్యయనాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాల్లో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడంపై దృష్టి పెట్టాలి.
- షెడ్యూల్డ్ కులాల్లోని ఉప సమూహాల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరమైన వెనుకబాటుతనాలకు సంబంధించిన వివిధ కోణాలను పరిశీలించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసే విధానాన్ని గుర్తించాలి.
- పైన పేర్కొన్న అంశాలపై నిర్దిష్ట సిఫార్సులతో నివేదికను సమర్పించాలి. రిజర్వేషన్ విధానాల ప్రయోజనాలను షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాల మధ్య సమానంగా పంపిణీ చేసేందుకు చేపట్టాల్సిన అన్ని ఇతర చర్యలను ఈ నివేదికలో సూచించాలి.

వైద్య శాఖలో కొలువుల మేళా

- మరో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- 272 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టులు

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల మేళా కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే 7300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6500 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం మరో 371 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్) ఉద్యోగాలు, 99 ఫార్మసిస్ట్(గ్రేడ్-2) పోస్టులు ఉన్నాయి. ఈ మేరకు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. గత నెల 18న జారీ చేసిన 2050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఈ 272 పోస్టులు అదనమని నోటిఫికేషన్‌లో పేర్కొంది. దీంతో ప్రభుత్వం భర్తీ చేసే నర్సింగ్ పోస్టుల సంఖ్య 2322కు పెరిగింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 వరకు చివరి గడువుగా నిర్ణయించింది. నవంబరు 23న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. కాగా, గత నెల 24న 633 ఫార్మసిస్ట్(గ్రేడ్-2) పోస్టులకు మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ కూడా మొదలైంది. ఇదే నోటిఫికేషన్‌కు అదనంగా మరో 99 పోస్టులను తాజాగా జత చేస్తున్నామని బోర్డు ప్రకటించింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. ఈ పోస్టులకు ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఇచ్చింది. నవంబరు 30వ తేదీన ఆన్‌లైన్‌లో రాత పరీక్ష నిర్వహించనున్నారు. జోన్లు, కేటగిరీల వారీగా ఖాళీల సంఖ్యను బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపర్చింది.

సమగ్ర కుల గణన!

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించింది. కానీ, కులాల వారీగా సేకరించిన వివరాలను బయట పెట్టలేదు. సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పన కోసం మాత్రమే ఈ వివరాలను ఉపయోగించుకుంది. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలన్న చర్చ గత కొంతకాలంగా నడుస్తోంది. బీసీ కులాల వివరాలు తేలిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారి రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుంది. బీసీ కులాల వివరాలు తేల్చాలని హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సమగ్ర కులగణన చేపడతామంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రిమండలి కూడా కులగణన చేపట్టడానికి ఆమోద ముద్ర వేసింది. ఈ నేపథ్యంలోనే కుల గణన జీవో విడుదలైంది. దీన్ని కొన్ని కులాలకే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అందరి వివరాలను ఇంటింటి సర్వే రూపంలో సేకరించనున్నారు. ప్రతి కుటుంబం కులం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశాలు సంబంధిత వివరాలను సేకరిస్తారు. వెనుకబడిన తరగతులు(బీసీ), షెడ్యూల్డు కులాలు(ఎస్సీ), షెడ్యూల్డు తెగలు(ఎస్టీ), ఇతర బలహీన వర్గాల వివరాలు తెలుసుకోవడం ద్వారా వారికి ఏ మేర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెంచాలో నిర్ణయానికి వస్తారు. నోడల్ శాఖగా నిర్ణయించిన ప్రణాళిక శాఖ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుంది. సర్వేను ఎలా చేపట్టాలి అనే విధి విధానాలను ప్రణాళిక శాఖ ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు రిజర్వేషన్లు కల్పించాలనే విషయంలోనూ ఈ సర్వే డేటాయే ప్రాతిపదిక కానుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లకు(ఈడబ్ల్యూఎస్) కూడా ఈ సమాచారాన్ని ఉపయోగించుకొనే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై పూర్తి అవగాహనతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విధాన నిర్ణయాలను తీసుకొనే లక్ష్యంతో ఈ సర్వే విధివిధానాలను రూపొందించనున్నారు. సర్వే సమాచారం ద్వారా రాష్ట్రంలో కులాల వారీగా జనాభా విస్తరణపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన వస్తుంది. రాజకీయ



రిజర్వేషన్లను కల్పించే విషయంలోనూ క్షేత్రస్థాయిలో ఆయా ప్రాంతాల్లో ఆయా కులాలు, వర్గాలు ఉన్నాయా? అని చూసుకొని నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. సర్వే పూర్తయితే రాష్ట్ర వనరులను సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందుబాటులోకి తెచ్చేందుకు వెసులుబాటు కలుగుతుంది. నోడల్ శాఖగా ప్రణాళిక శాఖను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో సర్వేకు పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సేవలను వినియోగించుకొనే అవకాశం ఉంది. ఇప్పటికే బిహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో చేపట్టిన కుల గణనల విధి విధాలను అధ్యయనం చేశారు.

లోకం తీరు





పండుగ వేళ.. బీర్ల కొరత

- షాపుల్లో 'లైట్ బీర్లు నో స్టాక్'
- బెల్టు షాపులకు తరలింపు
- రెట్టింపు ధరలతో విక్రయాలు

వరంగల్ క్రైం, అక్టోబర్ 11: దసరా పండుగ వేళ వైన్స్‌షాపుల్లో బీర్లు దొరకడం లేదు. ప్రధానంగా లైట్ బీర్ల కొరత ఏర్పడింది. నగరంలోని పలు షాపుల్లో 'లైట్ బీర్లు నో స్టాక్' అనే బోర్డుల దర్శన మిస్తున్నాయి. దీంతో యువత నిరుత్సాహానికి లోనవుతున్నారు. బీర్ ప్రియులకు పండుగ వేళ బీర్లు దొరకకపోవడంతో బెల్టు షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రధానంగా యువకులు ఎక్కువ శాతం బీర్లు తాగుతుంటారు. పండుగ వేళ లైట్ బీర్లు సేవిస్తూ ఎంజాయ్ చేద్దామనుకుంటే వైన్‌షాపుల్లో దొరకని దుస్థితి. బీర్లకు డిమాండ్ ఉండటంతో నగరంలోని పలు వైన్ షాపుల యజమానులు లైట్ బీర్లను బెల్టు షాపులకు తరలించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.160 ఉన్న లైట్ బీరు రూ.200 నుంచి రూ.220కి పైగా ధరలతో విక్రయిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. నగరంలోని పలు వైన్‌షాపుల యజమానులు అధిక సంపాదన కోసం బెల్టు షాపులతో కుమ్మక్కై ఈ దందాకు తెరలేపినట్లు తెలిసింది. దసరా పండుగ వేళ ఎప్పటికంటే భారీగా విక్రయాలు ఉండటంతో ఈ మార్గం ఎంచుకున్నట్లు సమాచారం. సంబంధిత శాఖ అధికారులు ఈ దందాపై దృష్టి పెట్టకపోవడం విశేషం.

ఏం కొనేటట్టు లేదు..

- పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు
- నూనెల నుంచి కూరగాయల వరకు ధరలు రెట్టింపు
- 20 రోజుల్లోనే 30శాతం పెరుగుదల
- పండుగల వేళ వినియోగదారులకు ధరల మంట



బాలసముద్రం, అక్టోబరు 11: నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. వంట నూనెల నుంచి కూరగాయల వరకు ధరలు 30శాతం పెరగడంతో సామాన్య ప్రజల ఇళ్లలో పండుగ సందడికి దూరమవుతున్నారు. పండుగల వేళ నిత్యావసర వస్తువుల డిమాండ్లు ఎక్కువ ఉండడంతో సప్లయి చేసే వ్యాపారులు కృత్రిమ కొరత చూపించి అధిక రేట్లకు విక్రయాలు జరుపుతున్నారు. 20 రోజుల కిందట ఉన్న నూనెలు, పప్పులు, నిత్యావసర వస్తువుల ధరాలు అమాంతం 30 శాతం రేట్లు అధికం కావడంతో సామాన్యులకు ఖర్చు పెరిగిపోతోంది. పండుగ సందర్భంగా ప్రతీ ఇంటికి వంట నూనెలు, పప్పులు అవసరమైనప్పటికీ మార్కెట్‌లో ధరలను చూసి సామాన్య ప్రజలు జంకుతున్నారు.

నిత్యావసర వస్తువులకు డిమాండ్

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా నిత్యావసర వస్తువులకు డిమాండ్ పెరిగింది. శనగపప్పు 20 రోజుల కిందట కిలో రూ.80 ఉండగా, ప్రస్తుతం రూ.110 నుంచి 120 ఉంది. కందిపప్పు రూ.150 నుంచి ప్రస్తుతం రూ.180 వరకు విక్రయాలు చేస్తున్నారు. సన్‌ఫ్లవర్ ఆయిల్ 20 రోజుల కిందట లీటరు రూ.115 ఉండగా, ప్రస్తుతం రూ.140-150 వరకు, పామాయిల్ లీటరుకు రూ.90 ఉండగా ప్రస్తుతం రూ.125 వరకు ధరలు ఉన్నాయి. ప్రతీ నిత్యావసర వస్తువులపై 30 శాతం ధరలు పెరిగి సామాన్య ప్రజలకు పండుగ చేసుకునే పరిస్థితి లేకపోయిందని వినియోగదారులు వాపోతున్నారు.

వ్యాపారుల కృత్రిమ కొరత

పండుగల సందర్భంగా ఒక్క సారిగా నిత్యావసర వస్తువుల డిమాండ్ పెరగడంతో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి సిండికేట్‌గా ఏర్పడి అధిక రేట్లకు సరుకులను విక్రయాలు జరుపుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ధరలను నియంత్రించకపోవడంతో పండుగల సందర్భంగా ఇష్టారాజ్యంగా ధరలను పెంచి ప్రజలపై భారం మోపుతు న్నారు. ఇప్పటికైనా పెరిగిన ధరలను నియంత్రించి సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మూడు వారాలుగా ధరలు పెరిగాయి

- గుండా రవిచంద్ర, కిరాణ షాపు వ్యాపారి

మూడు వారాలుగా వంట నూనెలకు, పప్పులకు ధరలు పెరిగాయి. ప్రభుత్వం అధికారులు నిత్యావసర వస్తువులపై సుంకం పెంచడంతో పండుగల ముందు ధరలు పెరిగాయి. కొనుగోలుదారులు ఎక్కువ మొత్తంలో సరుకులు కొనుగోలు చేయడం లేదు.

ధరలను తగ్గించాలి

- సాంబయ్య, నియోగదారుడు

ధరల పెరుగుదలతో పండుగకు ఖర్చులు అధిక మవుతున్నాయి. వ్యాపారులు పండు గలప్పుడే ధరలు పెంచి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తు న్నారు. అధికారులు ధరలను నియంత్రించి పెరిగిన ధరలను తగ్గించాలి. నిత్యావసరాలపై సుంకం ఎత్తివేయాలి.

విజయదశమిని సంతోషంగా జరుపుకోవాలి

కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ కలెక్టరేట్, అక్టోబ రు11: విజయానికి చిహ్నమైన విజ యదశమి పండుగను జిల్లా ప్రజ లందరూ సుఖసంతోషాలతో జరు పు కోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రా వీణ్య కోరారు. ఈ మేరకు కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ దసరా పండుగ రోజున ప్రజలందరు ఒకరినొకరు కలుసుకుని సుఖసంతోషాలతో శమీ పూజ నిర్వహించి ఐకమత్యంగా పం డుగను జరుపుకోవాలని, అలాగే అందరు సంతోషంగా ఉండే లా ఆ దుర్గాదేవి అందరిని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.

మల్లన్నస్వామి ఆదాయం పక్కదారి?

- పేరు, తేదీ, సంతకం లేకుండా రశీదులు
- ఒకే రశీదుపై పలుమార్లు సేవలు
- చోద్యం చూస్తున్న ఎండోమెంట్ అధికారులు
- ఆలయంలో మౌలిక వసతులు కరువు



గట్టు మల్లికార్జునస్వామి ఆలయం



తేదీ, అధికారి సంతకం లేని రశీదులు

వేలేరు, అక్టోబరు 11: మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలోని గట్టు మల్లికార్జునస్వామి భక్తులకు ఆలయ అధికారులు నకిలీ రశీదులు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి పూజలు చేసుకోవాలన్నా తేదీ, అధికారి సంతకం లేకుండా ఉన్న రశీదు దర్శనమిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఆలయానికి వేలాది భక్తులు దర్శించుకుంటారు. పాత రశీదులను భక్తులకు అంటగట్టి ఆలయ ఆదాయానికి భారీ మొత్తంలో గండి కొడుతున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఆది, బుధ వారాల్లో స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. మొక్కులు చెల్లించుకోవడానికి పోటీపడతారు. స్వామి వారికి పట్నాలు, బోనాలు, పుట్టు వెంట్రుకలు, వాహన పూజలు చేస్తారు. పట్నాలకు రూ.200, పుట్టు వెంట్రుకలకు రూ. 30, వాహన పూజకు రూ.200, బోనానికి రూ.20లతో పాటు అర్చన, అభిషేకాలకు ప్రత్యేక రుసుం చెల్లించడానికి రశీదులను ఏర్పాటు చేశారు.

భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారు. భక్తులకు తేదీ, పేరు, అధికారి సంతకం లేకుండా సేవలకు సంబంధించిన రశీదులను భక్తులకు విక్రయిస్తున్నారు. ఒగ్గ పూజారులు, నాయీ బ్రాహ్మణులు, పూజారి ఆ రశీదును తీసుకుని సేవలందించిన అనంతరం ఆ టికెట్‌ను మరలా టికెట్ కౌంటర్‌కు చేర్చుతున్నారు. ఆదే రశీదును మరో భక్తుడికి అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకే రశీదు సంబంధించిన సొమ్మును ఆలయానికి జమ చేసి మిగతాది జేబులో వేసుకుంటున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఆలయంలో ఓ వ్యక్తిని ఏర్పాటు చేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల్లో ఆదాయం ఉన్న దేవాలయంలో కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదు. రశీదుల ద్వారా వచ్చే ఆదాయంలో మూడొంతులకు పైగా సొమ్ము పక్కదారి పడుతోంది. అయినా ఆదాయం ఎక్కువగానే ఉంటుంది. కానీ ఆయలంలో లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడంతో రాత్రివేళ భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తుండగా, భక్తుల నుంచి వచ్చే ఆదాయానికి ఆలయ అధికారులు, పూజారులు అక్రమాలకు పాల్పడి స్వామి వారి సొమ్ము కాజేస్తున్నారు. మల్లన్న ఆలయ ఈవోకు మరో రెండు ఆలయాలకు ఇన్‌చార్జ్‌గా ఉండడం వల్ల పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఆలయంలో ఉంటున్న సిబ్బంది ఆగడాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. ఇప్పటికైనా ఎండోమెంట్ అధికారులు స్పందించి ఆలయానికి వచ్చే ఆదాయం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకోవాలి..

- బట్టు కోటి, భక్తుడు మల్లికుదుర్ల



దేవాలయానికి వచ్చే భక్తులను మోసగించకుండా వారి ఇచ్చే రశీదులకు సంబంధించిన డబ్బులు పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ఆలయంలో అవినీతికి పాల్పడుతున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఆలయంలో కనీస సౌకర్యాలు కల్పించాలి. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయారు. ఆలయానికి పూర్తిస్థాయి ఈవోను నియమించాలి.


ఎమ్మార్వో కాలనీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

రాబోయే రోజుల్లో తండాలకు మహర్దశ

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్‌పర్తి, అక్టోబరు 11: రాబోయే రోజుల్లో తండాలకు మహర్దశ కలగనుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని జయగిరి ఆమ్లేట్ గ్రామం బలరాంతండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్వో కాలనీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గ్రామాలలో కాలనీలు విస్తరిస్తున్నాయన్నారు. విస్తరిస్తున్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో అభివృద్ధికి దూరమైన తండాల అభివృద్ధితోపాటు గ్రామాలలో విస్తరిస్తున్న కాలనీల అభివృద్ధికి సీడీఎఫ్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, డైరెక్టర్ పల్లె దయాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చంటిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు కిషన్, అశోక్, తదితరులున్నారు.

మహిశాసుర మర్ధినిగా రుద్రేశ్వరి

హనుమకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాల తొమ్మిదవ రోజుట శుక్రవారం రుద్రేశ్వరీదేవికి శ్రీచక్రార్చన, నిత్యాహ్నికం, చతుశష్ఠి ఉపచార పూజలు, నిర్వహించారు. అమ్మవారిని మహిశాసురమర్ధిని దేవిగా అలంకరించారు. త్రిశూల ధారిణిగా రుద్రేశ్వరీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. నైవేద్యంగా బెల్లం పాయసాన్ని సమర్పించారు. అనంతరం సింహవాహనంపై ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ శాసన మండలి వైస్‌ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి పూజలు నిర్వర్తింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయంలో ఆవరణలో గార్డెన్‌ను, సౌండ్ అండ్ లైట్ సిస్టమ్ ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉందన్నారు. తొమ్మిది రోజులుగా నిర్వహించిన హోమాదికార్యక్రమాలు పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్యభారతి కళాఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నది. శుక్రవారం నాటి సేవాకర్యక్రమాల్లో తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్నాల నరేందర్, గాయత్రీ దేవి, ఇందిరా దేవి, అరవింద్, హర్షవర్థన్, సంతోష్, పల్లం రమేష్, కోన శ్రీకర్, పులి రజనీకాంత్ పాల్గొన్నారు. అలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్ర శర్మ పూజాకార్యక్రమాలను, ఈవో వెంకటయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.


మహిషాసుర మర్ధిని అలంకరణలో దుర్గాదేవి

• వడ్డెపల్లి: హనుమకొండలోని వివిధ డివిజన్లలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. శుక్రవారం హనుమకొండ మండలం గోపాల్‌పూర్‌లోని కనకదుర్గా కాలనీలోని దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాతను మహిషాసుర మర్ధినిగా రుత్వికులు అలంకరించారు. రుత్వికులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, ఉదయమర్రి ఆదిత్య శర్మ, మణికంఠ శర్మ, ప్రశాంత్‌శర్మ, పెండ్యాల రవీందర్‌శర్మ ఆధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తరలి వచ్చి అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు చేసి నారీకేళములు, ఫలపుష్పాలను, పాయసాన్ని, నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ, వొద్దిరాజు దీపక్‌కుమార్, వి. రమేష్, కొండపల్లి రాము, సుదీర్‌తో పాటు 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునిల్‌కుమార్ తదితరులు దుర్గాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి కొలిచారు.


వేయిస్తంబాలగుడిలో రుద్రేశ్వరీ అమ్మవారి పూజలో పాల్గొన్న డాక్టర్ బండా ప్రకాశ్


దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న రుత్వికులు, భక్తులు

సిద్ధి ధాత్రి అలంకరణలో అమ్మవారు


సిద్ధి ధాత్రి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

ఐనవోలు: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంబికా దేవి ఆలయంలో శుక్రారం అమ్మవారు సిద్ధి ధాత్రి అలంకారణలో దర్శనమిచ్చారు. అమ్మవారి పూజ కార్యక్రమాల్లో ఖడ్గమాల నవవర్ణ అర్చన అలంకారం, శ్రీ చక్ర అర్చన, నిత్యాహ్నికము, శ్రీ సూక్త పారాయణము, మహానైవెద్యం, నీరాజన మంత్ర పుష్ప తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు, భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.


జ్యోతిరావు పూలే కాలనీ ముందు ప్రమాదాలు జరుగకుండా గుంతకు అడ్డంగా వేసిన అట్ట పెట్టే

గుంతల రోడ్లతో ప్రమాదాలు

నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

అధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు

వరంగల్ కార్పొరేషన్, అక్టోబరు 11: ఇటీవల వరంగల్ నగరంలో కురిసిన వర్షాల కారణంగా నగరంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లు దెబ్బతిన్నాయి. మోకాలులోతు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. దీంతో కార్లు, భారీ వాహనదారులు, ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరంలోని పెద్దమ్మగడ్డ, కొత్తబస్‌స్టేషన్, పద్మాక్షి రోడ్డు, సుబేదారి, 12మోరీలు, చింతల్, ఖమ్మం రోడ్డు, దేశాయిపేట రోడ్డు, పోతన రోడ్లు అతస్యవస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రూ.కోట్లు ఖర్చు చేసి నగర రోడ్లను అద్దంగా తీర్చి దిద్దాల్సిన అధికారులు నిద్రమత్తు నటిస్తుండడంతో నగరంలోని రోడ్లు నరకకూపాలుగా మారుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతను పూడ్చి శాశ్వత పరిష్కారం చేయాల్సి ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధ్వాన రహదారులు

- పెద్దమ్మగడ్డ నుంచి కేయూ రోడ్డు మార్గంలో సుమారు పది చోట్ల రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారైంది. ప్రధానంగా జ్యోతిరావుపూలే కాలనీ, యాదవనగర్ పెట్రోల్‌పంప్, రెడ్డికాలనీ, పెగడపెల్లి డబ్బాలు, కేయూ జంక్షన్ సమీపంలో చాలాచోట్ల అడుగులోతు గుంతలు ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదు.
- కొత్తబస్‌స్టేషన్ సమీపంలో హనుమాన్‌గుడి రోడ్డు, అశోకాజంక్షన్ రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఇటీవల రోడ్డు మరమ్మతు పనులు నాసిరకం మెటీరియల్‌లో చేయడంలో ఒక్కరోజు కూడా రోడ్డు నిలువలేకపోయింది.
- సుబేదారి నుంచి కెనరా బ్యాంక్ రోడ్డు, సర్క్యూట్ గెస్ట్‌హౌస్, సుబేదారి నుంచి వడ్డెపల్లి రోడ్డు అడుగుకోగుంత అన్న చందంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల నుంచి వచ్చిన వర్షపు నీరు రోడ్లపై నిలవడంతో రోడ్లు దెబ్బతిన్నాయి.
- వరంగల్ ఆటోనగర్ నుంచి ఎంజీఎం వరకు కలువనున్న వంద ఫీట్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రాంతంలో భారీ వాహనాలు నిత్యం తిరుగుతుండడం, ఆటోనగర్‌కు వచ్చే వాహనాల రద్దీ వల్ల రోడ్డు పూర్తిగా గుంతలమైంది.
- వరంగల్ పోతననగర్ నుంచి 12 మోరీల జంక్షన్ వరకు రోడ్లు దెబ్బతింది. అంతేకాకుండా రామన్నపేట నుంచి బట్టలబజార్, పోతనగర్, అండర్ బ్రిడ్జి వరకు రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దేశాయిపేట రోడ్డుపై చాలాచోట్ల గుంతలు చింత లేపుతున్నాయి.
- హంటర్‌రోడ్డు, సీఎస్ఆర్ గార్డెన్, కొలంబో మెడికల్ కళాశాల జంక్షన్, మిషన్ భగీరథ వాటర్ ఫాల్స్ ప్రాంతంలో రోడ్లు అధ్వాన్నంగా తయాయ్యాయి. అదే విధంగా న్యూశాయంపేట వరకు అక్కడక్కడ రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి.
- వరంగల్ చింతల్ ఆర్‌వోబీ, ఖిలావరంగల్, పెట్రోల్‌పంపు, ఖమ్మం జాతీయ రహదారి మెయిన్ రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి.

స్మార్ట్ సిటీ పనులతో అభివృద్ధి చేస్తున్నాం..

బల్దియా ఎస్ఈ ప్రవీన్‌చంద్ర

స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో ఇప్పటి వరకే చాలా చోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇంకా కొన్ని రోడ్లు వర్షాల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయి. రోడ్ల కోసం స్మార్ట్ సిటీ నిధుల నుంచి ఇప్పటివరకు రూ.200కోట్ల వరకు ఖర్చు చేశాం. ఇంకా కొన్నిచోట్ల ఇతర విభాగాలు రోడ్ల నిర్మాణం పనులు చేస్తున్నారు. నగరంలో చాలా చోట్ల పనులు పూర్తయ్యాయి. ఇంకా పద్మాక్షి టెంపుల్, ఎంజీఎం, బీటీ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకా కొన్ని రోడ్ల నిర్మాణాలనికి టెండర్లు పిలుస్తాం.

దేవాలయాల అభివృద్ధికి సర్కారు పెద్దపీట

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి


ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న యాదవ సంఘం నేతలు

వడ్డెపల్లి, అక్టోబరు 11: దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లో గల వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీతోపాటు గోకుల్ యాదవ సంఘం కమిటీ ఎన్నికైంది. నూతనంగా ఎన్నికైన కమిటీల ప్రతినిధులు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చాతబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గోకుల్ యాదవ సంఘం అధ్యక్షుడు చల్ల రాజు యాదవ్‌తో పాటు కమిటీ ప్రతినిధులు బంక సంపత్ యాదవ్, ఎల్లావుల సతీష్ యాదవ్, బంక చంద్రశేఖర్ యాదవ్, నక్క శ్రీరాం, బొల్లు భాస్కర్, బొల్లు బాలు, బంక సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకలను ఇంటిల్లిపాది ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు, దసరా పండుగ రోజున చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి సన్మానం


ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వ్యక్తికి స్వీట్లు తినిసిస్తున్న వేలేరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు, అక్టోబరు 11: వేలేరు మండల కేంద్రానికి చెందిన జోగు మహేందర్, కొమ్మిడ అనుషా, గజ్జెల్లి పూర్ణచందర్‌లు ఇటీవల వెలువరించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తీర్ణులై ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఈ క్రమంలో శుక్రవారం ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని కొనియాడారు. ఇది కేవలం దసరా కనుక మాత్రమే అన్నారు. కార్యక్రమంలో నాయకులు బైరి అనిల్, రణదీర్‌రెడ్డి, అక్కల ప్రశాంత్, అరవింద్, రాజయ్య, ప్రశాంత్, శ్రీకాంత్, విజయ్, కార్తీక్, సలీమ్‌మాలిక్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భీమదేవరపల్లి, అక్టోబరు 11: భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ జిల్లా సెకండరీ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలను నెమ రువేసుకున్నారు. 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కిషన్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మల్లిఖార్జున్, అబ్దుల్, రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఆర్థ్రైటిస్‌కు గుడ్‌బై

» వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దు
» సకాలంలో వైద్యంతో కీళ్ల నొప్పులు మాయం
» నేడు ప్రపంచ ఆర్థ్రైటిస్ డే

బాలసముద్రం, అక్టోబరు 11: శరీరంలోని రోగనిరోధక కణాలు దారితప్పడమే రుమటాలజీ వ్యాధులు రావడానికి ముఖ్య కారణం అని రుమటాలజిస్ట్ వైద్యులు చెబుతున్నారు. రుమటాలజీ ఆర్థ్రైటిస్ అనేది కీళ్ల వాత సమస్యల చికిత్సకు సంబంధించినది. సామాన్య ప్రజలలోనే కాకుండా విద్యావంతులలో కూడా రుమాటాలజీ వైద్యంపై సరైన అవగాహన ఉండడం లేదని, దీంతో ఈ వ్యాధిగ్రస్థుల సంఖ్య నానాటికీ పెరుగుతోందని వైద్యులు అంటున్నారు. మొదట్లో ఈ వ్యాధిని పాశ్చాత్య దేశ వ్యాధులుగా భావించే వారు. రుమటాలజీ సమస్యలపై అవగాహన పెంచేందుకు ప్రపంచ ఆర్థ్రైటిస్ రోజుగా అక్టోబరు 12న జరుపుకుంటున్నారు. నేడు ప్రపంచ ఆర్థ్రైటిస్ వ్యాధి దినోత్సవం వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.

నొప్పులు

కీళ్ల నొప్పులు, వాపులు, కీళ్లు బిగుసుకుపోవడం ముఖ్యంగా తెల్లవారుజామున ఎక్కువ ఉండటం, కీళ్ల వాత (రుమటాలజీ)లక్షణాలు. ఆర్థోపెడిక్ సంబంధిత నొప్పులు విశ్రాంతి తీసుకుంటే శారీరక కదలికల ద్వారా పెరుగుతాయి, కానీ రుమటాలజీ నొప్పులు ఇందుకు విరుద్ధంగా విశ్రాంతిగా ఉన్నప్పుడు పెరగడం, శారీరక కదలికల ద్వారా తగ్గడం గమనార్హం.

గుర్తించడం ఎలా..

జ్వరంతోపాటు కీళ్ల నొప్పులు, వాపులు నెలరోజులకంటే ఎక్కువగా ఉన్నట్లయితే అది (ఆర్థ్రైటిస్) కీళ్ల వాతాలు అయ్యే అవకాశం ఉంటుంది. కీళ్లలో కదలికలు తగ్గినప్పుడు ఈ సమస్యలు మరీ ఎక్కువగా కనిపిస్తాయి. ఉదయం వేళలో బిగుసుగా ఉండడం, నొప్పులు ఎక్కువగా ఉండడం వీటి ముఖ్యలక్షణం.

ముఖ్యమైన వ్యాధులు

రుమటాయిడ్, ఆర్థ్రైటిస్, సొరియాటిక్ ఆర్థ్రైటిస్, గౌట్ ఆర్థ్రైటిస్, అంకిలోజింగ్ ఆర్థ్రైటిస్, ఎస్ఎల్ఇ వాస్కు లైటీస్ రుమటాలజీ వ్యాధి పట్ల



ప్రజలకు చాలా అవగాహన తక్కువ. ఈ వ్యాధి 43 ఏళ్లలోపు వారికి ఎక్కువగా వస్తుం ది. ఈ వ్యాధి లక్షణాలు నడునొప్పి, బిగపట్టి వంగలేకపోవడం, ఉదయం ఎక్కువగా అరగంట పాటు ఉండి క్రమేపీ తగ్గిపోతుంది. ఈ నొప్పిని డిస్క్‌కు సంబంధించిన నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. మొదట్లోనే గుర్తించకపోవడంతో వెన్నుముక వెదురు కర్రగా మారి బిగుసుకుపోయి వంగి కదలిక కష్టమవుతుంది. నడక మారడం, తెలియకుండానే ముందుకు వంగిపోతుంది. వ్యాధి లక్షణాలను ముందస్తుగా గుర్తిస్తే రుమటాలజిస్ట్ పర్యవేక్షణలో ఆరోగ్యవంతులయ్యే అవకాశం ఉంది.

మందులపై అపోహలు వద్దు

రుమటాలజీలో సత్ఫలితాలు చూపించే నూతన మందులు వచ్చినప్పటికీ ప్రజలలో రుమటాలజీ చికిత్సపై అవగాహన లేకపోవడం, అల్లోపతి మందుల ద్వారా సైడ్‌ఎఫెక్ట్ ఉంటాయనే అపోహలో హోమియో, ఆయుర్వేదం, వైద్యం వైపు వెళ్లి వారి అమూల్యమైన సమయాన్ని కోల్పోయిన వారవుతారు. రుమటాలజీ సలహాలు సక్రమంగా పాటిస్తూ చికిత్సను క్రమం తప్పకుండా తీసుకుంటే కీళ్ల మార్పిడి ఆపరేషన్ వరకు వెళ్లడం నివారించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, క్రమబద్ధమైన ఆహారం, సూర్య కిరణాలు వేడికి కొంత సేపు ఉండడం మొదలైన అలవాట్లతో ఈ వ్యాధి తగ్గుముఖం పడుతుంది.

వ్యాధిపై బెంగ వద్దు..

సీనియర్ రుమటాలజిస్ట్ ఎం.డి. డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, మేధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (7799788066)



వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రుమటాలజిస్టు స్పెషలిస్టులను సంప్రదించాలి. వ్యాధి తీవ్రతను గుర్తించి చికిత్స అందిస్తారు. కొన్ని వ్యాధులను అదుపు చేయడంతో పాటు నయం చేయవచ్చు. అత్యాధునిక మందులు అందుబాటులో ఉన్నాయి. వ్యాధి నిర్ధారణ అయినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదు. చికిత్స తీసుకొని సాధారణ జీవితం గడపొచ్చు. తరచూ పరీక్షలు చేయించుకోవాలి. యోగా, ధ్యానంతోపాటు క్రమబద్ధంగా వ్యాయామం చేయాలి. మందులను మధ్యలోనే ఆపివేయకూడదు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చారిత్రాత్మకం



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

» స్టేషన్ ఘన్‌పూర్‌కు స్కూల్ మంజూరు హర్షనీయం
» ఎమ్మెల్యే కడియం శ్రీహరి
» సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11: రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారని, మంజూరైన 28 నియోజకవర్గాలలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఉండడం చారిత్రాత్మకమని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు విద్యను అందించనున్నారని తెలిపారు. అన్ని వర్గాలవారు ఒకే చోట ఒకే కుటుంబంలా చదువుకునేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.125 కోట్లతో నిర్మించనున్న స్కూల్‌కు సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి వేలాదిమంది నియోజకవర్గ ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పైన రూ.7లక్షల కోట్ల అప్పు ఉన్నప్పటికీ రూ.5000కోట్లు ఖర్చు చేస్తూ స్కూల్స్ నిర్మాణానికి నిర్ణయం తీసుకోవడం సాహసోపేత నిర్ణయమన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ సర్వనాశనమైందన్నారు. డీఎస్సీ పరీక్షను నిర్వహించి మూడు నెలల వ్యవధిలోనే రాష్ట్రవ్యాప్తంగా 11వేల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అన్నారు.

తాము ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇస్తున్నారని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, వాళ్లకు చేతగాని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపిస్తున్నాడని కడియం అన్నారు. నవంబరు మొదటి వారంలో ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజన్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం పనులను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. తాను లోక్‌సభ ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పార్టీ కోసం నిబద్ధతో పనిచేసిన వారికి పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అందులో భాగంగానే స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ ఏర్పాటులో పార్టీ కోసం పాటు పడిన స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలకుంట్ల శిరీష్‌రెడ్డి, సతీమణి లావణ్యరెడ్డికి మార్కెట్ చైర్మన్ ఇచ్చామన్నారు. దాదాపు 85శాతం మేర పదవులు పాత కాంగ్రెస్‌కు చెందిన వారికే ఇచ్చామని, మిగతా 15శాతం మాత్రమే తనతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఇచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ కోసం పని చేసిన వారికి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలకుంట్ల లావణ్య- శిరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పార్టీ నాయకులు బెలిదె వెంకన్న, జగదీష్‌చందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మంతెన ఇంద్రసేనా రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, బూర్ల శంకర్, మామిడాల లింగారెడ్డి, గాదె రమేష్, మేకల నరేందర్, అన్నం బ్రహ్మారెడ్డి, మారుజోడు రాంబాబు, రాజేష్‌నాయక్, తెల్లాకుల రామకృష్ణ, అంబటి కిషన్‌రాజ్, జీడి రమేష్, నీరటి ప్రభాకర్, గట్టు చేరాలు, సింగపురం వెంకటయ్య, చింత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేయకముందే రాజీనామా



మార్కెట్ సెక్రటరీ భాస్కర్‌కు రాజీనామా పత్రాన్ని అందిస్తున్న కాసాని బొందయ్య

జనగామ మార్కెట్ కమిటీ సెక్రటరీకి అందజేసిన డైరెక్టర్ బొందయ్య

వైస్ చైర్మన్ పదవి ఇవ్వకపోవడంతో నిర్ణయం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 11: స్టేషన్‌ఘన్‌పూర్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేయకముందే మార్కెట్ డైరెక్టర్‌గా ఎంపికైన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాసాని బొందయ్య రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం మార్కెట్ సెక్రటరీకి రాజీనామా పత్రాన్ని అందించారు. వివరాల్లోకి వెళితే. మండలంలోని రాఘవపూర్‌కు చెందిన బొందయ్య టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర నాయకత్వంలో పని చేస్తున్నా డు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఘన్‌పూర్ వ్యసాయ మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఇందిరతో ప్రయత్నాలు చేశారు. తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనికి తోడు మార్కెట్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో బొందయ్య నిరాశ చెందాడు.

చైర్మన్ పదవి కాకున్నా.. కనీసం వైస్ చైర్మన్ పదవి అయినా వస్తుందని అనుకున్న తరుణంలో ఆయనను మార్కెట్ డైరెక్టరుగా నియమిస్తూ ఈ నెల 9న ప్రభుత్వం నుంచి ప్రకటన వచ్చింది. దీంతో నిరాశ చెందిన బొందయ్య చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఆశించి చివరకు డైరెక్టర్ పదవిని చేపట్టడం సరికాదని భావించినట్లు సమాచారం. డైరెక్టర్ పదవి నిర్వహించలేనని, రాజీనామా చేస్తున్న ట్లు ప్రకటించి రాజీనామా పత్రాన్ని మార్కెట్ సెక్రటరీ జన్ను భాస్క ర్‌కు మార్కెట్ కార్యాలయంలో అందించారు. బొందయ్య రాజీనామా మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. సంబంధిత విషయమై మా ర్కెట్ సెక్రటరీని వివరణ కోరగా డైరెక్టర్ బొందయ్య తనకు రాజీ నామా పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. నిబంధనల మేరకు రాజీ నామా పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు. కార్యక్ర మంలో నాయ కులు గుర్రం యాదగిరి, సింగపురం రాజు, కాసాని పవన్, నారగోని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాను



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మరోసారి గెలిపించండి..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 11: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుంచి విద్యారంగం, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చెప్పారు. శుక్రవారం హనుమకొండలోని యూటీఎఫ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి వరంగల్ - నల్లగొండ- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి అవకాశం కల్పిస్తున్న సంఘానికి, ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులందరికీ ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. తనను గెలిపిస్తే మరో ఐదేళ్లపాటు విద్యారంగ, టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో టైంటేబుల్ మార్పు, కేర్‌టేకర్ల నియామకం, కేజీబీవీ సిబ్బంది రెగ్యులరైజేషన్, వారికి కనీస వేతన స్కేలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, పీఎస్‌హెచ్‌ఎం, ఎంఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈవోల ప్రమోషన్ల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అంతకుముందు మాట్లాడిన యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి అలుగుబెల్లి నర్సిరెడ్డి అభ్యర్థిత్వాన్నే మరోసారి ఏకగ్రీవంగా ఖరారు చేశామన్నారు. నర్సిరెడ్డి లాంటి వాళ్లు శాసనమండలిలో ఉండటం వల్ల విద్యారంగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు. తనకు కేటాయించిన అభివృద్ధి నిధులను విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంలోనూ నర్సిరెడ్డి శాసనమండలిల్లో అనేక విద్యారంగ సమస్యలను ప్రాతినిధ్యం చేశారన్నారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలతోపాటు కొత్త ఉపాధ్యాయుల భర్తీలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఈసారి సైతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డినే గెలిపించుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ కుమార్ లోడి, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నాయకులు ఆసనాల శ్రీనివాస్, టీఎస్‌ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కొండయ్య, మహేష్, కేయూ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు మధుకర్‌రావు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు విజయ్‌మోహన్, హరగోపాల్ యాదవ్, పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సుధాకర్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సంజీవయ్య, మల్లారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సీతారాం, యూటీఎఫ్ నాయకులు సదానంద్, సోమశేఖర్, రంజిత్‌కుమార్, మల్లారెడ్డి, రవీందర్‌రాజు, రాజు, కుమార్, సుజన్‌ప్రసాద్, మురళీకృష్ణ, చంద్రశేఖర్‌రావు, వాసుదేవరెడ్డి, తిరుపతి, దామోదర్, కిరణ్‌కుమార్, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు





సంఘటనా స్థలిలో భూపతిరావు మృతదేహం, భూపతిరావు (ఫైల్)

తాడ్వాయి, అక్టోబరు 11: తాడ్వాయి-కాటాపూర్ మార్గమధ్యంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా, మరో ముగ్గు రికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీ సులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం... జిల్లాలోని వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాలం భూపతిరావు(26) అదే మండలంలోని ఓ రిసార్ట్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. గురువారం విధులు ముగించుకున్న అనంతరం ద్విచక్ర వాహనంపై తాడ్వాయికి చేరు కుని రాత్రి 11.30 గంటల ప్రాంతంలో స్నేహితులతో కలిసి కాటాపూర్ వెళ్లాడు. బతుక మ్మ ఆటపాటలు చూసిన అనంతరం తెల్లవారుజామున ముగ్గురు స్నేహితులతో కలిసి తిరిగి వస్తున్న క్రమంలో బంజర-తాడ్వాయి మార్గమధ్యంలో రోడ్డుకు అడ్డంగా పడిన టేకు చెట్టును ఢీకొని కిందపడిపోయారు. దీంతో భూపతిరావు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గు రు స్నేహితులు లక్కాపురం అరవింద్, తోలెం సందీప్, ఆలేటి విజయేందర్‌రెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో తాడ్వాయి పీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స అందించి ములుగు వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు దయాసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కాగా, భూపతిరావుకు భార్య కవిత, కుమార్తె ఉన్నారు.



వరంగల్ ఉర్సు గుట్ట వద్ద దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

దసరా వచ్చిందయ్యా..

- విజయదశమి వేడుకలకు రంగం సిద్ధం
- సరదా పండుగకు ముస్తాబైన ఉమ్మడి జిల్లా
- రావణాసుర వధ ఘట్టాలకు ఏర్పాట్లు పూర్తి
- ముస్తాబైన రంగలీల మైదానం, సిద్ధేశ్వరగుడి ప్రాంగణం
- దహనం కానున్న 50 అడుగుల ఎత్తైన రావణ విగ్రహాలు
- కొనుగోళ్లతో సందడిగా మారిన మార్కెట్లు

హనుమకొండ(ఆంధ్రజ్యోతి)/వరంగల్ కల్చరల్/జనగామ కల్చరల్/, మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 11 : విజయదశమి పర్వదినాన్ని శనివారం ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సన్నద్ధం అవుతున్నారు. గురువారంతో బతుకమ్మ వేడుకలు ముగియడంతో ఇక దసరా సంబరాలకు రంగం సిద్ధమైంది. దసరా రోజున సాయంత్రం రావణ వధ ఘట్టాలను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. వరంగల్‌లోని ఉర్సుగుట్ట, హనుమకొండ పద్మాక్షి గుట్టవద్ద పెద్ద ఎత్తున రావాణాసుర వధ జరుగుతుంది. కాశీబుగ్గలో, రంగశాయిపేటలో, ఓసిటీతోపాటు నర్సంపేట, వర్ధన్నపేటతో పాటు మండల కేంద్రాల్లో రావణవధకు పూర్తి ఏర్పాట్లు చేశారు. దసరా రోజున సాయంత్రం శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించి, సర్వాభిష్ట సిద్ధికి ప్రార్థించడం ప్రాచీన కాలం నుంచి అనుసరిస్తున్న సత్సాంప్రదాయం. అలాగే దసరా ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యతన ఇచ్చే పండుగ. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకొక అలంకారంలో పూజించిన తర్వాత విజయదశమినాడు దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాల్లో యుద్ధం చేసి ఆ రాక్షసుడిని వధించిన సందర్భంగా పదోరోజున ప్రజలంతా సంతోషంగా పండుగను జరుపుకునేదే విజయదశమి.

ఉర్సు రావణవధ

ఉర్సు రావణ వధ నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. 80 ఏళ్లుగా ఇక్కడ రావణాసుర వధ జరుగుతోంది. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించడానికి వరంగల్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లక్ష మందికిపైగా ప్రజలు తరలివస్తారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. సుమారు 50 అడుగుల ఎత్తైన రావాణసురుడి ప్రతిమను ఏర్పాటు చేయనున్నారు. తయారైన విగ్రహంలో బాణాసంచాను కూ ర్చుతారు. ఆ తర్వాత దీనిని తీసుకువెళ్లి ఉర్సుగుట్ట వద్ద ఎత్తైన వేదికపై నిలబెడతారు. రిమోట్ కంట్రోల్ ద్వారా బాణాసంచాను అంటించి దహనం చేస్తారు. రావణవధకన్నా ముందు గుట్టపైన కళ్లు మిరు మిట్లు గొలిపే రీతిలో వివిధ రకాల బాణా సంచాను సుమారు రెండు గంటల పాటు కాల్చు తారు. బాణా సంచా పేలుళ్ల ను తిలకించే దుకు ప్రజలు ఎంతో ఓపికతో ఎదురుచూస్తారు. రావణవధ ఘట్టానికి ముందు ఆర్యసమా జానికి చెందిన ప్రతిని ధులు ఓం జెండాతో రామాలయం నుంచి ఊరేగింపుగా రావణవధ జరిగే ప్రాంతా నికి చేరుకుంటారు. రావణ వధ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా, మేయర్ గుండు సుధా రాణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు అతిథులుగా హాజర వుతారు. భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజల సౌక ర్యార్థం వరంగల్ నగర పాలక సంస్థ అన్ని సదుపాయాలను కల్పించింది. ఆ ప్రాంతాన్నంతా శుభ్రం చేసింది. రోడ్ల గుంతలను పూడ్చింది.

హనుమకొండలో..

హనుమకొండ పట్టణంలోని సిద్ధేశ్వర, పద్మాక్షి దేవాలయాల ప్రాంగణంలో రావాణాసుర వధ, విజయదశమి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వ హించేందుకు విజయదశమి వ్యవస్థాపక ఉత్సవ కమిటీ విస్తృ త ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మె ల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. 454 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. వివిధ రకాలైన బాణా సంచాను కాల్చనున్నారు. హనుమకొండలో 34 ఏళ్లుగా రావణాసుర వధ కార్యక్ర మాన్ని పెద్దఎత్తున నిర్వహి స్తున్నారు. ఈ ఘట్టాన్ని తిలగించేందుకు హనుమకొండతోపా టు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి లక్ష మందికిపైగా హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు వేయిస్తంబాలగుడి ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ ఇక్కడ ఆయుధ పూజ, జమ్మిపూజ నిర్వహి స్తారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు రావణాసుర వధ కార్యక్రమం జరుగుతుంది. రవాణాసుర వధ జరిగే ప్రాంతాన్నంత వరంగల్ నగర పాలక సంస్థ చదును చేసిం ది. చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేసింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రావుల సుదర్శన్, ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

జమ్మిచెట్టును ఇలా..

పాండవులు అరణ్యవాసం ముగించుకుని అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచి వెళ్లారని పురాణాలు చెబుతున్నాయి. వనవాసం నుంచి తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేశాడని.. ఆ యుద్ధంలో శత్రువులను జయించి, విజయం పొందాడని చెబుతారు. ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టును అప్పటి నుంచి పవిత్రంగా భావిస్తున్నారు. దశమిరోజున ప్రారంభించిన ఏ కార్యంలోనైనా విజయం సాధిస్తామని నమ్మకం. అందుకు గుర్తుగానే విజయదశమి రోజున దశమి వేడుకలు నిర్వహించిన అనంతరం జమ్మిచెట్టు వద్దకు చేరుకుని ఆకులను తెంపుకుంటారు. జమ్మిచెట్టుని శమివృక్షమని కూడ పిలుస్తారు. ప్రజలు తమ కోర్కెలను, ఆశలను ఒక కాగితంపై రాసి జమ్మిచెట్టుకు కట్టి శనిగపప్పు, బెల్లంతో తయారు చేసినా పూర్ణాన్ని ప్రసాదంగా సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. జమ్మి ఆకులను బంగారంగా స్వీకరించి పెద్దలకు పెట్టి వారి ఆశీర్వాదం తీసుకుంటారు.

పాలపిట్ట దర్శనం

పండుగనాడు పాలపిట్టను చూడడం ప్రత్యేకత. పాండవులు అరణ్య, అజ్ఞాతవాసాలను ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనబడిందని, అప్పటినుంచి వారికి విజయాలు కలిగాయని, అది విజయదశమి రోజు కావడంతో ఆనాటి నుంచి దశమినాడు పాలపిట్టను చూడడం ఆనవాయితీగా వస్తున్నది. పాలపిట్ట శుభాలకు, విజయాలకు చిహ్నం. పండుగ రోజున ఈ పాలపిట్టను చూడడం ఎంతో అదృష్టంగా ప్రజలు భావి స్తారు. పాలపిట్టతో పాటు జమ్మి చెట్టు దర్శనం చేసుకోవడం ఈ రోజు మరో ప్రత్యేకత.

తెప్పోత్సవం

భద్రకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం తెప్పోత్సవంతో ముగియనున్నాయి. విజయవాడ లోని దుర్గామల్లీశ్వరీ దేవాలయం తరహాలో ఇక్కడ భద్రకాళి చెరువులో కూడా అమ్మవారి తెప్పోత్సవం అత్యంత అవైభవో పేతంగా నిర్వహిస్తారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయి. ఉత్సవానికి తెప్ప సర్వాంగసుందరంగా ముస్తాబై చెరువులో తేలియాడుతూ సిద్ధంగా ఉంది. శనివారికి అమ్మ వారికి ఉదయం సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఆ తర్వాత తెప్పో త్సవం జరుగుతుంది. అమ్మవారు నౌకాయానం చేస్తూ జరుపుకునే జలక్రీడోత్సవ విధిని తెప్పోత్సవం అంటారు. తెప్పోత్సవాన్ని జరుపుకొని తిరిగి వస్తున్న అమ్మవారిని దర్శించడంవల్ల ముక్తి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

వేయిస్తంభాలగుడిలో..

హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో విజయదశమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న రుద్రేశ్వరీ దేవి విగ్రహం నిమజ్జనంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయి. ఉదయం నిత్యవిధి పూజల అనంతరం సాయంత్రం రుద్రేశ్వరీ దేవి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి పద్మాక్షిగుండలో నిమజ్జనం చేస్తారు.

ఆయుధపూజ

దసరా పండుగ రోజు నిర్వహించే ఆయుధపూజ చాలా విశిష్టమైనది, ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడినవారు అస్త్రపూజ చేస్తారు. తమవృత్తికి సంబంధించిన సామాగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి ఆయుధపూజ నిర్వహిస్తారు. వాహనాలకు, ఫ్యాక్టరీలలో, కర్మాగారాల్లో, వ్యాపార సంస్థల్లో పూజలు నిర్వహిస్తారు. పోలీసు స్టేషన్లలో ఆయుధ పూజను నిర్వహిస్తారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఆయుధ పూజ జరుగుతుంది.

మార్కెట్‌లో సందడి

విజయదశమి పురస్కరించుకొని కొనుగోలుదారులతో మారెట్లు సండిగా మారాయి. పండుగ వేళ పండ్లు, పూలు, తమలపాకులు, పలురకాల స్వీట్లకు డిమాండ్ పెరిగింది. ఆయా పట్టణాల్లో బంతి, చామంతి, గులాబీల విక్రయాలు జోరందుకున్నాయి. కిలో పూల ధర రూ.150నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు. 50 గ్రాముల చామంతి గులాబీలు రూ.50కు అమ్ముతున్నారు. వీటితోపాటు జమ్మి ఆకు, తదితర పూజా సామగ్రి ధరలు కూడా మండిపోతున్నాయి.


దసరా ఉత్సవాలకు సిద్ధమైన జనగామలోని బతుకమ్మ కుంట మైదానం


మహబూబాబాద్ గుమ్మడూరులోని ఖాళీస్థలంలో రావణవధ కోసం చేసిన ఏర్పాట్లు

అవయవదానంతో పునర్జన్మ

సేవాదృక్పథంతో పనిచేస్తున్న వ్యక్తులు


నేత్రాలను సేకరిస్తున్న డాక్టర్లు

కాళోజీ జంక్షన్, అక్టోబరు 11 : అన్నదానం కడుపు నింపుతుంది. విద్యాదానం జీవితానికి సార్థకత చేకూరుస్తుంది. ఈ రెండింటి కంటే ముఖ్యంగా అవయవదానం మరో మనిషికి పునర్జన్మ నిస్తుంది. అందుకే అన్ని దానాల్లో అవయవదానం మిన్నగా భావిస్తారు. మనిషి మృతి చెందాక అతడి అవయవాలతో సుమారు పది మందికి ప్రాణదానం చేయవచ్చు. మనిషి మృతి చెందాక అవయవాల మార్పిడి గంటల్లో జరిగిపోవాలి. గుండె ఆగి హఠాత్తుగా చనిపోయిన వ్యక్తి శరీరం నుంచి గుండె, కళ్లను 6 నుంచి 24 గంటల లోపు సేకరించాలి. రోడ్డు ప్రమాదానికి గురై మరణించి డాక్టర్లు బ్రెయిన్ డెత్‌గా ధ్రువీకరించినప్పుడు వెంటిలేటర్ తొలగించే లోపు గుండెను సేకరించాలి. అలాగే కాలేయాన్ని 8 నుంచి 10 గంటల లోపు, మూత్రపిండాలను 24 గంటల్లోపు సేకరించవచ్చు. మనిషి బతికుండగానే కూడా అవయవాలను రక్త సంబంధీకులకు దానం చేయవచ్చు. మనిషి బతికుండగానే బంధుమిత్రులకు అవయవదానం చేయాలంటే మాత్రం ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి అవుతుంది. ఆరోగ్య వంతులైన అన్ని వయసుల వారు అవయవదానం చేయడానికి అర్హులు. మరణానంతరం తన శరీర భాగాలు ఉపయోగించుకునేలా అంగీకారం తెలుపవచ్చు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల ఆమోదంతో మృత శరీరంలోని అవయవాలను మార్పిడి కోసం సేకరిస్తారు. మరణానంతరం తమ శరీర దానానికి అంగీకరిస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు తమ మరణానంతరం దేహాలను ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అందజేసేందుకు కుటుంబ సభ్యులకు తెలుపుతున్నారు. అందుకు అంగీకార పత్రాలను అవయవదాన శరీర దాతల ఐక్య వేదిక ప్రతినిధులకు ఇస్తున్నారు. మనిషి మరణాంతరం దేహం కాల్చివేస్తే బూడిద, పూడిస్తే మట్టి పాలవుతుంది. వైద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శరీర భాగాల ప్రయోగాల కోసం పార్థివ దేహాల అవసరం ఎంతగానో ఉంటుంది. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించడం అందరు బాధ్యతగా భావించాలి.

కమిటీలు

అవయవదాన కార్యక్రమ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్‌గా ఈశ్వరలింగం, కో కన్వీనర్లుగా దాసరి ప్రసాదరావు, చల్లా రామ్‌చరణ్ వ్యవహరిస్తున్నారు. వరంగల్ జిల్లాకు చెందిన కొన్‌రెడ్డి మల్లారెడ్డి రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పని చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల సంఘం వరంగల్ కేంద్రంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రాజమౌళి, ఇంజనీర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి కరేటి శంకర్‌రావు యాదవ్, వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవయవదానంపై అవగాహన కల్పిస్తున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల అనుమతితో మృతదేహాలను కాకతీయ మెడికల్ కళాశాలకు అందిస్తున్నారు.

122 మృదేహాలను కేఎంసీకి అప్పగించాం..



- కొన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అవయవ దాతల అసోసియేషన్ అధ్యక్షుడు

ఇంత వరకు మా అసోసియేషన్ ఆధ్వర్యంలో 300కు పైగా నేత్ర దానాలు, 122 మృతదేహ దానాలు, 90 అవయవ దానాలు చేయించాం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవయవదాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇటీవల భూపాలపల్లి జిల్లా అవయవ శరీరదాతల సంఘం కన్వీనర్‌గా కామిడి సతీష్‌రెడ్డిని నియమించాం. అక్కడ ఆయన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

సంతలు లేక చింతలు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్థలాల కొరత
- కొత్తగా 60 సంతల ఏర్పాటుకు నిర్ణయం
- ఒక్కటి కూడా ఏర్పాటు కాని వైనం
- ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు, రైతులు



హనుమకొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరిన్ని సంతల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా స్థలాలు సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం వల్ల అవి కార్యరూపం దాల్చడం లేదు. హనుమకొండ, వరంగల్ జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొత్తగా 60 సంతాలను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్నవాటిని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. రెండేళ్లవుతున్నా వీటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. పాత సంతల్లో మౌలిక సదుపాయాల కల్పన కూడా జరగలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత దీనిపై దృష్టి సారించింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అందుబాటులో ఉన్న నిధులను వాడుకోవడం ద్వారా కొత్త సంతల ఏర్పాటుకు, ప్రస్తుతం ఉన్న సంతల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రస్తుతం గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేవు. స్పెషల్ ఆఫీసర్ల పాలన సాగుతోంది. దీంతో సంతల ఏర్పాటుకు అధికారులు పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు స్థలాల కొరత కూడా సంతల ఏర్పాటుకు, ఉన్నవాటి విస్తరణకు అడ్డంకిగా మారింది. దీంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకు మండల కేంద్రాలకు, లేదా జిల్లా కేంద్రాలకు రావలసి వస్తోంది. స్థానికంగా ఉండే దుకాణాల్లో రేట్లు అధికంగా ఉండడంతో సామాన్యులు కొనలేకపోతున్నారు.

సంతలు లేక్క చింతలు

సాధారణంగా వారంతపు సంతలు ప్రతీ మండల కేంద్రంలోనూ, పెద్ద గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో నిర్వహిస్తుంటారు. దీని కోసం ఆయా గ్రామ పంచాయతీలు, ఆయా మున్సిపాలిటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారులకు అనువుగా ఉండేందుకు ఓ విశాలమైన స్థలం కేటాయిస్తారు. తద్వారా ఆయా శాఖలకు ఆర్థికంగా కొద్ది మొత్తంలో ఆదాయం సమకూరుతుంది. అదే విధంగా ఆయా ప్రాంతాల ప్రజలకు అనువైన ధరల్లో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు దొరుకుతాయి. పశువుల సంతల్లో రైతులు తమకు కావలసిన పశువులను కొనుగోలు చేయవచ్చు. ఇది మన ప్రాచీన కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న తీరు. కానీ ఉమ్మడి జిల్లాలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సంతల ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆదేశించినా అధికారుల్లో పెద్దగా స్పందన లేదు.

నిధులున్నా..

ఎకరా విస్తీర్ణంలో సంత ప్రారంభానికి స్థలం అవసరం ఉండగా, అందులో 20 దుకాణాలు, (స్టాల్స్), తాగునీటి సదుపాయం, ప్లాట్ ఫామ్, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తారు. ఇందుకోసం సుమారు ఒక్కో సంతకు రూ.12లక్షలను వెచ్చిస్తారు. మొత్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా 60 సంతలను ఒకేసారి ఏర్పాటు చేయాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. స్థలాలు దొరకపోవడంతో పంచాయతీ అధికారులు చేతులెత్తేస్తున్నారు. తొలి దశలో స్థలం లభించిన చోట సంతలను ఏర్పాటు చేయాలని అనుకున్నా.. అది కూడా ఆచరణకు నోచుకోవడం లేదు. సంతల ఏర్పాటు అవసరాన్ని సర్పంచులు, ప్రాదేశిక సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు తగిన చొరవ చూపడం లేదు. సంతల ఆవశ్యకతలను తెలిసేలా ప్రచారం చేస్తే గ్రామాల్లో స్థలం ఇవ్వడానికి దాతలు ముందుకు వచ్చే అవకాశం ఉన్నా దానిని అధికారులు వినియోగించడం లేదు.

స్పందనేదీ?

కొత్త సంతల ఏర్పాటును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)కు అప్పగించారు. ఈ సంస్థ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిధులను ఖర్చు చేస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు కొన్నిటినైనా ఏర్పాటు చేయాలని ఆరు జిల్లాల్లోని డీఆర్‌డీఏ సంస్థలు ప్రయత్నిస్తున్నా ఆశించినా ఫలితం కనిపించడం లేదు. సంతల ఏర్పాటుకు ఎకరం స్థలం కోసం గ్రామపంచాయతీలకు లేఖలు రాసినా స్పందన లేదు. స్థలాలు లేవన్న జవాబే అధికారుల నుంచి వస్తోంది. శ్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులకే స్థలాలు దొరక్క అవస్థలు పడుతున్న నేపథ్యంలో సంతలకెక్కడ సమకూర్చేదని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు.

వసతులు లేక..

ప్రస్తుతం ఉన్న సంతలను అభివృద్ధి చేసేందుకు కూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఈసంతాల్లో చాలావరకు ప్రధాన రోడ్లపైనే కొనసాగిస్తున్నారు. దీని వల్ల తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సంతల వద్ద తాగడానికి మంచి నీళ్లు కూడా ఉండడం లేదు. ఆయా సంతల్లో మౌలిక వసతుల కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఉపాధి నిధులు కేటాయించాలని సూచించింది. 30 దుకాణాలు అంతకన్నా ఎక్కువ ఉన్న సంతల్లో మౌలిక సదుపాయాలకు రూ. 15 లక్షలు కేటాయిస్తారు. ఇందులో ఉపాధి నిధులు రూ.10లక్షలు కాగా, గ్రామపంచాయతీల వాటా రూ.5లక్షలు. 20దుకాణాల వరకు ఉండే సంతలకు రూ.12.25 లక్షలు వెచ్చిస్తారు. ఇందులో ఉపాధి నిధులు రూ.9లక్షలు. గ్రామ పంచాయతీ వాటా రూ.3.25 లక్షలు. ఈ నిధులతో సంతల్లో నీటి వసతి, మూత్రశాలలు, కూరగాయల వ్యర్థాలను వేసేందుకు డంపింగ్ యార్డులు కల్పిస్తారు. వాహనాల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తారు. ఆసక్తి చూపే పంచాయతీలు తమ వాటా ధనాన్ని చెల్లిస్తే ఉపాధి నిధులు మంజూరు అవుతాయి. గ్రామాల్లో సంతల స్థలం అర ఎకరం వరకు తప్పనిసరిగా ఉండాలన్న నిధులను విధించారు. ఈఅవకాశాన్ని కూడా గ్రామ పంచాయతీలు పూర్తి స్థాయిలో వాడుకోవడం లేదు. తమ వంతు వాటా ధనాన్ని సమకూర్చడానికి ముందుకు రావడం లేదు. దీనితో సంతల్లో మౌలిక సదుపాయాలు లేక కొనుగోలుదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల అవస్థలు వర్ణణాతీతం.

ఆర్టీసీ కార్మికుల అరిగోస..

- అదనపు డ్యూటీలతో అనారోగ్యం
- మహాలక్ష్మి పథకంతో అధిక పనిభారం
- సిక్ లీవులు ఇవ్వకపోవడంతో ఆందోళన
- పట్టించుకోని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు



బాలసముద్రం, అక్టోబరు 11: వరంగల్ రీజినల్ పరిధిలోని ఆర్టీసీ కార్మికులు ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారు. అదనపు డ్యూటీలు వేస్తూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోతున్నారు. రీజినల్ పరిధిలోని 9 డిపోలు పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూరు, మహబూబాబాద్, జనగాం, వరంగల్ -1, వరంగల్ -2, హనుమకొండ డిపో పరిధిలోని విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు సమస్యలతో సతమతమవుతున్నారు. డిపోలో 100 మంది సిబ్బందికి 30 మందికి పైగా రోజువారి అదనపు డ్యూటీలు వేస్తున్నట్లు వారు చెబుతున్నారు. డ్రైవర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు 8 గంటల డ్యూటీ చేసి ఇంటికి వెళ్లవలసి ఉండగా సిబ్బంది కొరత కారణంగా డ్రైవర్లకు వెనువెంటనే డ్యూటీలు కేటాయించడంతో పని ఒత్తిడి ఒకవైపు.. మరోవైపు నిద్ర లేక అనారోగ్యాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు.

మహాలక్ష్మితో మరింత పని ఒత్తిడి

ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంతో ఉన్న బస్సులు సరిపోకపోవడంతో కొద్ది బస్సులనే ఎక్కువ రూట్లలో సిబ్బందికి డ్యూటీలు వేసి పని ఒత్తిడి పెంచుతున్నట్లు కార్మికులు వాపోతున్నారు. బస్సులో ఎక్కువమంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారన్నారు. ఆర్టీసీ ఎం.డి. ప్రతీ డిపో నుంచి లక్ష్యే లక్ష్యంగా టార్గెట్లు పెట్టడంతో డిపో మేనేజర్ల సూచనలతో ఒకవైపు అదనపు డ్యూటీలు చేస్తూ టార్గెట్ల కోసం ఆర్టీసీ సిబ్బందిపై పని ఒత్తిడి పెంచుతున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనారోగ్యంతో విధులు

అదనపు డ్యూటీలు చేసి కండక్టర్లు, డ్రైవర్లు అనారోగ్యాలకు గురవుతున్నారు. లీవ్‌లు ఇవ్వకపోవడంతో వరంగల్ రీజినల్ పరిధిలోని హనుమకొండ డిపోలో పనిచేస్తున్న ఓ మహిళా కండక్టర్ విధుల్లో ఉండగానే కళ్లుతిరిగి పడిపోయినట్లు తెలిపారు. వెంటనే ఆ మహిళా కండక్టర్‌ను హనుమకొండ బస్టాండ్‌లో ఉన్న డిస్పెన్సరీలో చికిత్స అందించి పంపించారు. పూర్తిగా కోలుకోకుండానే డ్యూటీ చేయాలని అధికారులు ఒత్తిడి చేసినట్లు కండక్టర్ కన్నీటి పర్యంతమయ్యారు. కొందరు 25 నుంచి 35 ఏళ్ల సర్వీసు కలిగిన డ్రైవర్లు, కండక్టర్లు అనారోగ్యంతో సిక్ లీవ్‌లు అడిగితే సంబంధించిన డిపో మేనేజర్ పర్మిషన్ ఉంటేనే సిక్ లీవ్ ఇస్తామని, లేకుంటే లీవ్ ఇవ్వమని సదరు వైద్యాధికారి చెబుతున్నట్లు కార్మికులు వాపోతున్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని అనారోగ్యంతోనే విధులు నిర్వర్తించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సిబ్బంది కొరత లేకుండా ఆర్టీసీలో రిక్రూట్‌మెంట్ చేసుకొని అనారోగ్యంతో ఉన్న ఆర్టీసీ కార్మికులకు సిక్ లీవ్‌లు ఇవ్వాలని, మహిళలకు అదనపు డ్యూటీలు ఇవ్వకుండా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వరంగల్ రీజినల్‌లో డ్రైవర్లు, కండక్టర్లు

హనుమకొండ డిపోలో డ్రైవర్లు 171, కండక్టర్లు 258. జనగామ డిపోలో 160 మంది డ్రైవర్లు, కండక్టర్లు 207. మహబూబాబాద్ డిపోలో డ్రైవర్లు 82, కండక్టర్లు 114. నర్సంపేట డిపోలో డ్రైవర్లు 118, కండక్టర్లు 171. పరకాల డిపోలో డ్రైవర్లు 90, కండక్టర్లు 137. తొర్రూరు డిపోలో డ్రైవర్లు 131, కండక్టర్లు 170. వరంగల్ -1 డిపోలో డ్రైవర్లు 200, కండక్టర్లు 152. వరంగల్ -2 డిపోలో డ్రైవర్లు 190, కండక్టర్లు 159. భూపాలపల్లి డిపోలో డ్రైవర్లు 125, కండక్టర్లు 146 మంది పనిచేస్తున్నారు. ఇందులో ప్రతీ రోజు 30 నుంచి 40 మంది వరకు వివిధ అనారోగ్యాలతో లీవ్‌లలో ఉంటున్నారు. ఉన్న సిబ్బందితో అదనపు డ్యూటీలను విధిస్తూ వారికి పనిభారం పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మహిళల నుంచి మంచిపేరు వస్తున్నా.. కార్మికులకు మాత్రం పని ఒత్తిడితో ఇబ్బందులకు గురి చేస్తుందని సిబ్బంది కన్నీరు పెట్టుకుంటున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకుడు బి.రవీందర్ నాయక్



వరంగల్ మెడికల్, అక్టోబరు 11: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని అందుకోసం డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకుడు బి.రవీందర్ నాయక్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ పోచమ్మకుంటలోని పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అందుతున్న సేవలను, అలాగే వివిధ కార్యక్రమాల అమలుతీరును సమీక్షించారు. పోచమ్మకుంట పరిధిలో ఈ యేడు నమోదైన డెంగీ, మలేరియా, ఇతర వ్యాధుల వివరాలను, జ్వర సర్వే, వైద్య శిబిరాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్‌సీడీ, టీబీ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి లక్ష్యాలను సాధించిన ప్రగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కె.లలితాదేవి, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి.మదన్‌మోహన్‌రావు, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్, డాక్టర్ నాగరాజు, డాక్టర్ పి.హరిత పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధినిగా భద్రకాళి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. భక్తులకు ఆలయ ఈవో శేష భారతి ఇబ్బందులు ఎదురు కాకుండా ఏర్పాట్లను పర్యవే క్షించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, కూచన హరినాథ్, భక్తులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు అమ్మవారి మహాదర్శనం

విజయదశమి, దసరా సందర్భంగా భద్రకాళి అమ్మవారి దర్శనం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు మహాదర్శనం ఏర్పాటు చేశారు. సాయంత్రం భద్ర తటాకంపై అమ్మవారిని హంసవాహనంపై ఊరేగిస్తారు. ఈ సందర్భంగా తెప్పోత్సవం, చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించబడునని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేష తెలిపారు.

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడకూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరపున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: **K. Srinivas.** Ph. No. (0870) 2100480/84, RNI No:APTEL/2003/9741, **Managing Director : Vemuri Radha Krishna** Founder: K.L.N.Prasad.


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR GOPICHAND IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS TELUGU



ఆంధ్రజ్యోతి HANUMAKONDA RURAL శనివారం 12 అక్టోబరు 2024

హనుమకొండ రూరల్

• పరకాల • నడికూడ • ఆత్మకూరు • దామెర • శాయంపేట • ఎల్కతుర్తి • భీమదేవరపల్లి • కమలాపూర్

బాలికలు భవిష్యత్ దీపికలు



మాట్లాడుతున్న డాక్టర్ రజని రుద్రమ

పరకాల, అక్టోబరు 11: బాలికలే భవిష్యత్ దీపికలని క్రాంతిజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఫర్ గర్ల్ చైల్డ్ చైర్‌పర్సన్ డాక్టర్ రజని రుద్రమ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని క్రాంతిజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఫర్ గర్ల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లి, చెల్లి, భార్య, కూతురు, ఇలా ఏ బంధం లేకుండా పురుషులు తమ మనుగడ సాగించలేరని, అలాంటి ఆడ పిల్ల జీవితం పురిటిలోనే అంతం కాకూడదన్నారు. ఒక వైపు బాలికలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారని, నేల నుంచి నింగి వరకు ప్రతి రంగంలోనూ ప్రతిభావంతులుగా రాణిస్తున్న తరుణంలో అంతకు రెట్టింపుస్థాయిలో అణచివేతకు లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.

రావణవధకు ఏర్పాట్లు పూర్తి

నేడు విజయదశమి వేడుకలు

ఆయుధ, జమ్మిపూజలు, పాలపిట్ట దర్శనం

చెడుపై మంచి గెలవడమే దసరా విశిష్టత



పరకాలలో రావణవధ (ఫైల్)



పరకాలలో రావణవధకు ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

పరకాల, అక్టోబరు 11 : విజయదశమి వేడుకల్లో భాగంగా పరకాల పట్టణంలోని పశువుల సంతలో రావణవధకు మునిసిపల్ పాలకవర్గం అన్ని ఏర్పాట్లను చేసింది. పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు, సంగెం, గీసుకొండ, దామెర, నడికూడ, పరకాల మండలాల్లో విజయదశమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకోనున్నారు. రావణవధకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరానుండడంతో రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రాంగణాలను సుందరంగా ముస్తాబు చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి రావణవధ నిర్వహిస్తారు. అదేవిధంగా పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయం నుంచి స్వామివారి రథం బయలుదేరి కుంకుమేశ్వరస్వామి ఆలయం వరకు చేరుకుంటుంది. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జమ్మి ఆకు తీసుకొని ప్రజలు తల్లిదండ్రుల చేతిలో పెట్టి కాళ్లకు నమస్కరించి దీవెనలు తీసుకుంటారు. పాలపిట్ట దర్శనం కోసం ప్రతి ఒక్కరు పట్టణంలో పాకులాడుతారు. విలీన గ్రామమైన రాజిపేట, సీతారాంపురంలో దసరా వేడుకలను నిర్వహిస్తారు. ముందుగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుండి డప్పుచప్పుళ్లమధ్య ఊరేగింపుగా బయలుదేరి బొడ్రాయి విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తారు. అదే విధంగా ప్రతీ గ్రామంలో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకంటారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా వేడుకలను పరకాలలో పెద్ద ఎత్తున జరపడం చాలా సంతోషమని. ఒకరికొకరు సహకరించుకొని ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు.

వేడుకల్లో జాగ్రత్తలు వహించాలి

దామెర : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే దసరా వేడుకల్లో పలు జాగ్రత్తలు వహించాలని దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం దామెరలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కొంక అశోక్ మాట్లాడారు. 12న శనివారం ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే దసరా (విజయదశమి) వేడుకల్లో ఎలాంటి హింస, ఘర్షణలకు పాల్పడవద్దని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో దసరా వేడకలను నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామాల్లో దసరా వేడుకలను నిర్వహించుకునే సందర్భంలో ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా శోభాయాత్రల సందర్భంగా ఎలాంటి డీజేలకు అనుమతి లేదన్నారు. గ్రామాల్లో ఏవైనా అల్లర్లు జరిగితే డయల్ 100కు, పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరవేయాలని కోరారు. దామెర ఎస్సై 87126 85228, 88971 57403, పోలీస్ స్టేషన్ 87126 85020లల్లో సంప్రదించాలని సూచించారు.

గాజులతో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేకాలంకరణ

దామెర, అక్టోబరు 11: మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో శుక్రవారం దుర్గామాత అమ్మ వారికి వినూత్న రీతిలో ప్రత్యేక అలంకరణ పూజాదికాలను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం శివమ్ టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి, పోల్సాని అనిల్‌రెడ్డి, గంగిడి శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మ వారికి గాజులతో ప్రత్యేక అలంకరణలు చేశారు. దామేశ్వరాలయ ప్రధానార్చకులు నాగిళ్ల రాజుశర్మ వేద మంత్రాల నడుమ అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. ఆ తరువాత సాయంత్రం పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని, లలితా సహస్ర నామ పారాయణం పఠించారు. అలాగే ఆలయంలోని పార్వతీ అమ్మ వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, పార్వతీ అమ్మ వారిని దర్శించుకుని తమ కోరిన కోర్కెలు తీర్చాలని వేడుకున్నారు.

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల, అక్టోబరు 11 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనుల కోసం స్థల పరిశీలన అధికారులతో కలిసి శుక్రవారం చేశారు. పరకాల పట్టణంలోని రాజుపేట శివారులోగల ప్రభుత్వ స్థలంలో స్థలాన్ని పరిశీలించి చుట్టుపక్కల హద్దులను చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పరకాల నియోజకవర్గంకు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తోందని అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర, ఒకే కుటుంబాల చదువుకునేలా స్కూల్స్ ఉండబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని వెంటనే అంచనా వేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



గోపాల్‌పూర్‌లో వర్షానికి నేల వాలిన వరి పంటలను పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి

ఎల్కతుర్తి, అక్టోబరు 11 : రైతులు సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో కురిసిన వర్షాలకు పంటలు నేల వాలి భారీ నష్టం వాటిల్లిందని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్, దండేపల్లి, ఎల్కతుర్తి గ్రామాల పరి ధిలో వర్షాలకు నేల వాలిన వరి పం టలను సీపీఐ బృందం సందర్శిం చారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. పంటలు నష్టపో యి న రైతులను గుర్తించి వారికి తక్ష ణ నష్టపరిహారం చెల్లించాలని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రె లక్ష్మణ్, నాయకులు మనోహర్, మొగిళి, రమేష్, రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



ముల్కనూర్‌లో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి



దామేశ్వరాలయంలో మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మ వారు



పరకాలలో మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు



కొత్తకొండలో మహిషాసుర మర్దిని అలంకారంలో భద్రకాళి అమ్మవారు

భీమదేవరపల్లి, అక్టోబరు 11: భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాతను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి చంద్రశేఖర్ గుప్తా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌గుప్తా, కాసం రమేష్‌గుప్తా, బాబు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవాలయంలోని భద్రకాళి అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్‌రావు ఆధ్వర్యంలో అర్చ కులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

● దామెర : దామేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం దుర్గామాత అమ్మ వారు మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజాదికాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు.

● పరకాల : పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 9వ రోజు మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అఖిల్ శాస్త్రీతో ప్రత్యేక పూజలు అనంతరం, ఆలయ క మిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, భక్తులకు అన్న ప్రసాద్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్‌రావు, ఎం.శివప్రసాద్, శంతన్‌రెడ్డి, రవితేజ, సత్యం, పింటు, సాయి, రాజేంద్ర ప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

టీజీ పిడికాన్‌ను విజయవంతం చేయాలి

దామెర, అక్టోబరు 11 : తెలంగాణ పిడికాన్ సదస్సును విజయవంతం చేయాలని పిడియాట్రిక్ అకాడమీ వైద్యుల బృందం కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో పిడియాట్రిక్ అకాడమీ వైద్య బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు టీజీ పిడికాన్ వరంగల్-2024 పేరుతో నిర్వహించనున్న పిడియాట్రిక్ సదస్సును విజయవంతం చేయాలంటూ దుర్గామాత సన్నిధిలో పిడియాట్రిక్ వైద్యులు పూజలు నిర్వహించారు. వరంగల్‌లోని సత్యసాయి కన్వెన్షన్ ఆవరణలో 10వ పిడియాట్రిక్ అకాడమీ ఆఫ్ తెలంగాణ స్టేట్(పీఏటీఎస్) వార్షిక సదస్సును జయప్రదం చేయాలని పిడియాట్రిక్ వైద్య బృందం కోరారు. ఆలయ అర్చకులు నాగిళ్ల రాజుశర్మ వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు జరిపి, ఆశీర్వచనం చేశారు. పిడియాట్రిక్ డాక్టర్ మల్లాడి శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వరంగల్, హనుమకొండ, కాజీపేట తదితర ప్రాంతాల నుంచి పిల్లల వైద్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

భీమదేవరపల్లి, అక్టోబరు 11: భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ జిల్లా సెకండరీ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలను నెమ రువేసుకున్నారు. 20 ఏళ్ల తర్వాత కలుసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మల్లిఖార్జున్, అబ్దుల్, రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సర్కారు పెద్దపీట

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న యాదవ సంఘం నేతలు

వడ్డెపల్లి, అక్టోబరు 11: దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 57వ డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్‌లో గల వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీతోపాటు గోకుల్ యాదవ సంఘం కమిటీ ఎన్నికైంది. నూతనంగా ఎన్నికైన కమిటీల ప్రతినిధులు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని హనుమ కొండలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మా ట్లాడుతూ వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో వేణుగోపాలస్వామి, పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చాతబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, గోకుల్ యాదవ సంఘం అధ్యక్షుడు చల్ల రాజు యాదవ్‌తో పాటు కమిటీ ప్రతినిధులు బంక సంపత్ యాదవ్, ఎ ల్లావుల సతీష్ యాదవ్, బంక చంద్ర శేఖర్ యాదవ్, నక్క శ్రీరాం, బొల్లు భాస్కర్, బొల్లు బాలు, బంక సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకలను ఇంటిల్లిపాది ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు, దసరా పండుగ రోజున చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి



ఎల్కతుర్తిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి వినతి పత్రం అందజేస్తున్న కార్యకర్తలు

ఎల్కతుర్తి, అక్టోబరు 11: ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆతడిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డికి ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన వ్యక్తి పార్టీ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ పార్టీ ప్రతిష్టతను దెబ్బతీస్తున్నాడని పిర్యాదులో పేర్కొన్నారు. అలాగే పార్టీ ముఖ్య నాయకులపై ఆరోపణలు చేయడంతో పాటు బీఆర్ఎస్, ఇతర పార్టీ నేతలతో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీ సమాచారాన్ని చేరవేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బొమ్మనపెల్లి అశోక్‌రెడ్డి, నాయకులు సంతాజీ, సంతాజీ, రాజేశ్వర్‌రావు, ముప్పు మహేందర్, అంబాల స్వామి, పప్పుల గంగాధర్, రవిందర్, పోలాటి సంపత్‌రావు, శ్రీకాంత్, అంబాల శ్రీకాంత్, సారయ్య, ఎల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.